మేలైన యాజమాన్య పద్ధతులతో మేలు

పొలం పిలుస్తోంది కార్యక్రమాలు

సత్తెనపల్లి: రైతులకు వివిధ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు తెలియజేయాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కంటిపూడి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. వ్యవసాయం అనుబంధ శాఖల అధికారులు ప్రతి పంటను ఈ-పంట యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఏఓ ఎస్.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంట పూత, కాయ దశలో ఉందన్నారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని గులాబీ రంగు కాయ తొలుచు పురుగు ఉధృతి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర సందర్శన అనంతరం గ్రామ సభ నిర్వహించి పత్తి, మిరప పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మంగు శ్రీనివాసరావు మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు ఎం.రాంబాబు, కె.శ్రీనివాసరావు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

అమరావతి: ఎంపీపీ మేకల హనుమంతరావు మంగళవారం స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది గ్రామ సభలో పాల్గొన్నారు. మండల వ్యవసాయ శాఖాధికారి అహ్మద్, పశు సంవర్ధకశాఖాధికారి కె.వెంకటేశ్వర్లు, పీఫరీస్ అధికారి శివకుమారి, హార్టికల్చర్ అధికారి శ్రీలక్ష్మి అమరావతి, ధరణికోట గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేశారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది.

పెదకూరపాడు: మండలంలోని గారపాడు, హుస్సేన్ నగరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పత్తిలో గులాబీ రంగు పురుగు ఉనికిని గుర్తించడానికి ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవశాఖ అధికారి ఐ.శాంతి రైతులకు సూచించారు. లాంఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ రాధికా రమ్య మిరప పంటలో సస్యరక్షణ చర్యలను వివరించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. శ్రీదేవి, ఉద్యానాధికారి యు. శ్రీనిత్య, గ్రామ ఉద్యాన సహాయకులు ఎల్. యశస్విని, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



పంట పొలం పరిశీలనలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వివరిస్తున్న అధికారులు



గారపాడు గ్రామంలో గులాబీ రంగు పురుగు నివారణపై అవగాహన



చల్లగరిగలో పంటలు పరిశీలించిన అధికారులు

భూసార పరీక్షలు ఆధారంగా మందులు

అచ్చంపేట: రైతులు తమ భూములలో భూసార పరీక్షలు చేయించుకుని, ఫలితాల ఆధారంగా మందులు వాడాలని అచ్చంపేట వ్యవసాయాధికారి పి.వెంకటేశ్వర్లు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మాదిపాడు, చల్లగరిగ గ్రామాల్లో పత్తి, వరి పంటలను పరిశీలించారు. తెగుళ్లు, పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మార్కెటింగ్ విభాగానికి చెందిన గోపీ గోదాముల సౌకర్యాలను రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సిబ్బంది మాన్యనాయక్, శివానాయక్, మున్వర్ పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో..

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): చాగంటివారిపాలెం, లంకెలకూరపాడు గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ ఏఓ పి.ప్రవీణ్ పాల్గొని పత్తి, వరి పంటలలో వచ్చే తెగుళ్ల నివారణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వీఆర్వో మాబువలి, పశు సంవర్ధకశాఖ సిబ్బంది, వీఏఏ శైలజ, సుభాని పాల్గొన్నారు.

దొడ్లేరు, అందుకూరులో ..

క్రోసూరు: వ్యవసాయశాఖ అధ్వర్యంలో మంగళవారం దొడ్లేరు, అందుకూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ఈ-పంట నమోదు, కౌలు దారులకు గుర్తింపు కార్డులు, పీఎం కిసాన్ రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీ మొదలగు విషయాలను గురించి వివరించారు. పశువైద్యాధికారి డాక్టర్ మల్లయ్య మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను గురించి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్రటరీ ప్రమీల రాణి మార్కెటింగ్ శాఖ ద్వారా అమలవుతున్న రైతు బంధు పథకం గురించి వివరించారు.

వ్యవసాయం లాభసాటిగా..

నకరికల్లు: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అధికారుల సూచనలను రైతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు సూచించారు. మండలంలోని చల్లగుండ్ల, చీమలమర్రి గ్రామాల్లో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఆయాగ్రామాల్లోని వ్యవసాయక్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.సుజాత, వీఆర్వో రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం.శైలేంద్ర, సెరీకల్చర్ అసిస్టెంట్ ఎ.యాకోబు, వీఏఏలు జి.జగదీష్, కె.దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

నూతన యాజమాన్య పద్ధతులతో ఆదాయం

రాజుపాలెం: వ్యవసాయంలో మేలైన నూతన యాజమాన్య పద్ధతులను అవలంబించాలని ఏఓ పి.వెంకటనర్సయ్య తెలిపారు. అనుపాలెం, అంచులవారిసపాలెంలోని వరి పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఏవో ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. తక్కువ పెట్టుబడితో మేలైన అధిక దిగుబడి వచ్చేల రైతులకు వివరించారు. మొక్కపాడు పశువైద్యాధికారి లేగదూడల పోషణ, ఎద లక్షణాలు తదితరాలను వివరించారు. ఉపాధిహామీ పథకం ద్వారా పశుగ్రాసం సాగు, షెడ్‌ల నిర్మానానికి రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీసీ హరి సూరమ్మ నాగేశ్వరరావు, వ్యవసయాయ సహాయకులు ఆర్.సుచరిత, డి.వెంకటేష్, వెటర్నరీ అసిస్టెంట్ హ్యానోక్ పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు

వరద బాధితులకు సాయం



సత్తెనపల్లి: పట్టణం లోని రఘురామ్ నగర్ మహిళలు ఇంటింటికి తిరిగి వరద బాధితు సహాయార్థం రూ.లక్ష నగదు సేకరించారు. డీడీ తీసి మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడికి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మన్నవ శారదా దేవి, బద్దుల శిరీషా, గురజాల సరోజిని, కొణికినేని సుమతి, పోతుగుంట్ల అన్నపూర్ణ, చుక్కపల్లి కొండలరావు, మన్నవ వెంకటరామయ్య, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన



సత్తెనపల్లి: క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ విజయరాణి అన్నారు. మండల స్థాయి స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మంగళవారం ఆమె అభినందించారు. క్రీడాకారులు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు. వాలీబాల్ అండర్ -17లో యు.లోకేష్, అండర్ -14, లో అభిషేక్, కబడ్డీ అండర్ -17లో నితీష్ కుమార్, అండర్ -14 లో శివరాం, భార్గవ్ మోహన నవీన్, షటిల్ అండర్ -14 లో ఐశ్వర్య, బాల సమీక్ష, చెస్ అండర్-14 లో ఆర్ చైతన్య రామ్, నాగ వెంకట్, అండర్-14 ఎం.దివ్య సుధా, ఎం.నిక్షిత, 100 మీటర్ల పరుగు పందెంలో కె.అపూర్వ ఎంపికయ్యారు. సిస్టర్ అరుణ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.అచ్చిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఏచూరి సంతాప సభ

క్రోసూరు: అమంచి విజ్ఞాన కేంద్రంలో బుధవారం కామ్రేడ్ సీతారం ఏచూరి సంతాప సభ నిర్వహించనున్నట్లు సీపీఎం నాయకులు తిమ్మిసెట్టి హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య ప్రధాన వక్తగా వ్యవహారిస్తారని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి



అమరావతి: కాంగ్రెస్‌కి అధికారం వస్తే రిజర్వేషన్లను తొలగిస్తామని అమెరికాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక మద్దూరు డౌన్ సెంటర్‌లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో మైనార్టీ, ఎస్సీ, ఓబీసీ, ఎస్టీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తాం అనడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతరావు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పోట్ల పూర్ణచంద్రరావు, ప్రకాశం ఇన్‌చార్జి రవిశంకర్, మద్ది ధాత్రి నారాయణ, నేరెళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ సందర్శన

క్రోసూరు: స్థానిక కేజీబీవీ పాఠశాలను మంగళవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గార్లపాటి దాసు సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. వర్షాకాలం ఆవరణలో పాముల బెడద ఎక్కువగా ఉన్నట్లు పాఠశాల ప్రిన్స్‌పల్ ఇందిరా ప్రియదర్శిని చెప్పినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

సీఎం సహాయ నిధికి విరాళం



పెదకూరపాడు: సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కాకతీయ విద్యా సంస్థలు విద్యార్థులు మంగళవారం వరద బాధితుల సహాయార్థం రూ.6లక్షల నగదు చెక్కులు అందజేశారు. విద్యార్థులు సేకరించిన, ఉపాధ్యాయులు, యాజమాన్యం అందించిన రూ.5 లక్షలు, 'అన్నా క్యాంటీన్'కి తమ సంస్థ నుంచి మరో రూ.లక్ష కలిపి విరాళమిచ్చినట్లు కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ శీలంనేని సాంబశివరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ దీవి లలితబాబులు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీడీఓ రామకృష్ణ బాధ్యతల స్వీకరణ



పెదకూరపాడు: పెదకూరపాడు ఎంపీడీవోగా రామకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కాకుమాను నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఏపీవో కోటేశ్వరరావు అభినందించారు.

బెల్లంకొండ ఎంపీడీవోగా వై.హనుమారెడ్డి

బెల్లంకొండ: బెల్లంకొండ ఎంపీడీవోగా వై.హనుమారెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ప్రస్తుతం యడ్లపాడు ఎంపీడీవోగా విధులు నిర్వస్తున్నారు. గురువారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం

క్రీడలతో విద్యార్థులకు మానసిక వికాసం



బెల్లంకొండ: క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటుగా మానసిక వికాసానికి దోహదపడతాయని మండల విద్యా శాఖాధికారి బాలసుందరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని పాపాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ముగిశాయి. బెల్లంకొండ, చంద్రాజుపాలెం, పాపాయపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు, కేజీబీవీ బాలికలు మొత్తం 120 మంది పోటీలలో పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. హెచ్‌ఎం సీతా మహాలక్ష్మి, వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, కె.ఉషారాణి, వీరమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

సత్తెనపల్లి: విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం జె.మాధవిలత అన్నారు. పట్టణంలోని పాఠశాల విద్యార్థినులు ఇటీవల నందిగామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచారు. నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం వారిని అభినందించారు. కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్‌లో వై.యానిశ్రీ, ఆర్.మానస, షేక్ షమీమూన్, షేక్ సమీరా, సయ్యద్ అఫ్రోజ్, వి.శ్రీలక్ష్మి, ఎస్.అమూల్య, ఎస్.అక్షయ, ఎస్.అఫ్రోజ్, అమూల్య, చైత్ర, తాహెరా బాను ఎంపికైనట్లు తెలిపారు. 100 మీటర్ల పరుగు పందెం సీనియర్ విభాగంలో జి.సాయి ప్రియాంక, జూనియర్ విభాగంలో పి.హేమలత, 200 మీటర్ల సీనియర్ విభాగంలో జి.సాయిప్రియాంక, జూనియర్ విభాగంలో రెండవ స్థానం పి.హేమలత కైవసం చేసుకున్నారని చెప్పారు. 400 మీటర్ల సీనియర్ విభాగంలో రెండవ స్థానంలో టి.మహాలక్ష్మి, 800 మీటర్ల సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో టి.మహాలక్ష్మి నిలిచినట్లు చెప్పారు. షాట్ పుట్ సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం ఎం.దీపిక, తృతీయ స్థానం డి.భవాని సాధించగా, జూనియర్ విభాగంలో తృతీయ స్థానం పి.హేమలత కైవసం చేసుకుంది. డిస్కస్ త్రోలో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం ఎం.దీపిక, సీనియర్స్ రిలేలో ప్రథమ స్థానం టి.మహాలక్ష్మి టీమ్, సీనియర్స్ రిలేలో ప్రథమ స్థానం అక్షయ టీమ్, జూనియర్స్ రిలేలో ప్రథమ స్థానం పి.హేమలత టీమ్, లాంగ్ జంప్ సీనియర్స్‌లో తృతీయ స్థానం వాసవి, చెస్‌లో కె.సాయిలహరి, కె.జ్యోతి, వి.భవ్యాంజలి ప్రతిభ కనబరిచారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కాకుమాను సునీత, సీహెచ్ శివ గోవర్ధన, పి.శాస్త్రి అభినందించారు.



విద్యార్థినులతో హెచ్‌ఎం మాధవీ లత, పీడీలు

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

బెల్లంకొండ: రాష్ట్రంలో రైతుల అభ్యున్నతి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు అయిన సందర్భంగా మంగళవారం మండలంలోని పాపాయపాలెం, వన్నాయపాలెం గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పాపాయపాలెం గ్రామంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల్లో పలు గృహాలకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తహసీల్దారు అక్షపున్నీసా బేగం, ఎంపీడీవో వెంకటరెడ్డి, క్రోసూరు ఏడీఏ హనుమంతరావు, ఏవో కృష్ణయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, పీఏస్కే మస్తాన్ షరీఫ్, పార్టీ మండలాధ్యక్షుడు నల్లమేకల లక్ష్మీనారాయణ, వర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి సముద్రం, వెన్నా శీతారామిరెడ్డి పాల్గొన్నారు.



పాపాయపాలెంలో 'పొలం పిలస్తోంది' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన ప్రభుత్వం

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ

సత్తెనపల్లి: సంక్షోభంలోనూ కూటమి ప్రభుత్వం సంక్షేమ అందించిందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా ధూళిపాళ్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు, జీతాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి ఇంటికి మేలు చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజే ముఖ్యమంత్రి మేమంతా పాలకులం కాదు .. ప్రజా సేవకులమని ప్రకటించారన్నారు. వంద రోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమం చూసి 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజలే అంటున్నారన్నారు. సీసీ డ్రెయిన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు. ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, జనసేన నాయకులు వెంకట అప్పారావు, రంగిశెట్టి సుమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గోడకు స్టిక్కర్ అంటిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిశీలన

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ వైద్య సేవ రోగుల వార్డులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. జనరల్, గైనకాలజీ వార్డుల్లోని రోగులను వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న నెట్‌వర్క్ హాస్పిటల్, ప్రభుత్వ వైద్యశాల నందు ఉచితంగా టెస్టులు, మందులు, భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ రజాక్, వైద్య మిత్ర బుజ్జి, టీం లీడర్ ప్రశాంతి, రత్నం, ప్రశాంత్, డీఈవో సాగర్‌ఉన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



సత్తెనపల్లి: గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిషోర్ బాలికలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.ప్రమీల అన్నారు. గుడిపూడి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. బాల్య వివాహాలు జరగకుండా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొరటి తిరుపతయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.రత్నావళి, ఆర్ రాజ్యలక్ష్మి, ఎస్.అచ్చమ్మ, టి. కల్యాణి, జె.విజయకుమారి, డి.జ్యోతి, పి.వాణి తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడులో రైళ్ల హాల్ట్‌కు వినతి

పెదకూరపాడు: ప్రజల కోరిక మేరకు పెద్దకూరపాడు రైల్వే స్టేషన్ లో పల్నాడు ఎక్స్‌ప్రెస్, రేపల్లె- సికింద్రాబాద్ ఫాస్ట్ ప్యాసింజర్ హాల్ట్ కల్పించాలని కోరుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మంగళవారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, డీఆర్‌ఎం రామకృష్ణకు లేఖ రాసినట్లు తెలిపారు. రాజధాని ప్రాంతమైన పెదకూరపాడు ప్రాంత ప్రజలు హైదరాబాద్ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సంఘాలు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు, ఉద్యోగస్తులు గత కొంతకాలంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారుని తెలిపారు. అందుకు అనుగుణంగా పల్నాడు ఎక్స్‌ప్రెస్, రేపల్లె - సికింద్రాబాద్ రైలు హాల్ట్ కల్పించాలని తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు.

ఎంపీడీవోగా కృష్ణకుమారి

నరసరావుపేట రూరల్: నరసరావుపేట ఎంపీడీవోగా టీవీ కృష్ణకుమారి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా పనిచేసిన నాగిశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం రిలీవ్ అయ్యారు. ఆయన ఫిరంగిపురం మండలం ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లను సత్కరించారు.

పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం లోగో ఆవిష్కరణ

నరసరావుపేట: పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం లోగోను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే సూచనలతో ఈ సేవాసంఘాన్ని ఏర్పాటుచేశారు. దీనిలో అర్చకులు, పురోహితులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఆడిటర్లు, న్యాయవాదులు, యువకులు, మహిళలు అందరినీ భాగస్వామ్యం చేశారు. బ్రాహ్మణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా అందాల్సిన అభివృది ఫలాలు అర్హులైనవారికి అందించే ఉద్దేశంతో ఈ సేవా సంఘాన్ని ఏర్పాటు చేయటమైందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులుగా గూడూరు శేఖర్, అధ్యక్షులుగా పాలపర్తి సుధీర్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా తంగిరాల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా కె.దిలీప్ కుమార్ శర్మ, కోట సుబ్రమ ణ్య శర్మ, గౌరవ సలహాదారులుగా రంగవజ్ఝల కృష్ణకిరణ్‌శర్మ, కొండకావూరు వెంకట రామయ్యలను ఎన్నుకున్నారు. పట్టణంలోని బ్రాహ్మణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపికలు

అచ్చంపేట: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు జరిగాయి. అండర్ 19 విభాగంలో బాలుర, బాలికలకు రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి.అరుణ్‌కుమార్ తెలిపారు. ఎం.సూర్యకాంత్, సీహెచ్ సాంబశివరావు, పి.చంటి, కె.భరత్ కుమార్, డి.కల్యాణ్, బి.అద్భుతకుమార్, సీహెచ్ రామమనోహర్, ఎం.సిద్దార్థ, టి.శ్రీకాంత్‌తో పాటు సత్తెనపల్లి గురుకుల పాఠశాలకు విద్యార్థి ఎం.ప్రవీణ్ ఉన్నట్లు తెలిపారు. బాలికల విభాగంలో విజయపురిసౌత్ విద్యార్థిని ఆర్.గాయిత్రీభాయి, కె.బ్యూల, వై.శ్రీవల్లి, టి.వెంకటలక్ష్మి, కె.ప్రియాంక, ఎం.దీపిక భవన, ఎం.మెర్సిరోస్, వి.వివేకవర్థిని, బాపట్ల గురుకుల పాఠశాలకు చెందిన పి.భూమిక, అమరావతి గురుకుల పాఠశాలకు చెందిన పి.శైలజ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 3, 4, 5 తేదీల్లో కృష్ణా జిల్లా, నున్న గ్రామంలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ చెప్పారు. పోటీలకు ఎంపైర్లుగా రిటైర్డు పీడీ జి.భూషణం, అమరావతి కళాశాల పీడీ సీహెచ్ జయశ్రీ, బాపట్ల కళాశాల పీడీ జి.కోటేశ్వరి, వి.పి సౌత్ పీడీ షేక్ మహబుబి, సత్తెనపల్లి గురుకుల పాఠశాల పీఈటీ ఒ.రత్నాకర్, అచ్చంపేట కళాశాల పీఈటీలు ఎస్.సత్యనారాయణ నాయక్, జి.బ్రహ్మయ్య వ్యవహరించారు.



ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో యూనిక్ కాన్సెప్ట్ విద్యార్థుల ప్రతిభ

సత్తెనపల్లి: స్కూల్ గేమ్స్‌లో యూనిక్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ సుజాత నారాయణ తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఖోఖోలో అండర్-14 విభాగంలో వజ్రాల చార్మిరెడ్డి, శీలం హేమలత, బాలుర విభాగంలో దంతం మోహన గోపికృష్ణ, గుంటూరు షేక్ ఖాజా హుస్సేన్, అండర్-17 బాలుర విభాగంలో వందకారి లోకేష్, బెల్లంకొండ వెంకట తేజ, తన్నీరు శ్యామ్ అఖిల్ ఎంపికయ్యారు. అండర్ 14 కబడ్డీలో శీలం లోకనాథ్, బోరుపోతుల మురళి, అండర్-17లో కుంభా సురజ్, ముఖేష్ పాల్, అండర్-14 బాలుర విభాగం వాలీబాల్‌లో బెల్లంకొండ వెంకట తేజ, కొజ్జా గణేష్ అండర్-14 బాలికల 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ విభాగంలో శీలం హేమలత, అండర్-14 బాలల విభాగం షాట్‌పుట్‌లో గుంటూరు షేక్ ఖాజా హుస్సేన్ ప్రతిభ చూపారన్నారు. పరుగు పందెంలో శ్యామ్ అఖిల్, ఖలీద్, సాత్విక్, నీలకంఠ సాయి,, కె.వెంకటేష్, కామినేని శ్రీనివాస్, దొడ్డి సాయి లక్ష్మి, షాట్‌పుట్‌లో సత్తెనపల్లి నవీన్ ప్రతిభ చూపారన్నారు. క్రీడాకారులను, యూనిక్ కాన్సెప్ట్ స్కూల్ పీడీ అనిల్ ను అభినందించారు.



విద్యార్థులతో కరస్పాండెంట్ సుజాత నారాయణ, పీడీ అనిల్

టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా సునీత

సత్తెనపల్లి: మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా కె.సునీత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా చీరాల నుంచి ఆమె ఇక్కడికి వచ్చారు. ఇక్కడ టీపీఎస్‌గా విధులు నిర్వహించిన పి.రాఘవరావు పొన్నూరు పురపాలక సంఘానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరికీ పురపాలక సంఘ కార్యాలయం మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



సత్కారం అందుకుంటున్న టీపీఎస్ సునీత